'మిట్స్' విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో పరిశోధన అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదివారం నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ మాట్లాడుతూ . ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి పొందిన వెబ్ ఆఫ్ సైన్స్, స్కోపస్, ఎస్‌సిఐ, ఐఇఇఇ మొదలైన వాటిలో తమ పరిశోధన పత్రాలను ప్రచురించారని పేర్కొన్నారు. విద్యార్థులను, అధ్యాపకులను మరింత ప్రోత్సాహించేందుకు ప్రతి సంవత్సరమూ బహుమతుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. రూ. 5.30 లక్షలను ప్రోత్సాహకాలుగా అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ కృష్ణ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్. తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ డాక్టర్. శివయ్య పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయాలు కొనసాగిద్దాం

సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

మదనపల్లి: సుందరయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లి

భారత కమ్యునిస్టు ఉద్యమ నిర్మాత, కార్మిక, కర్షక, పేదప్రజల ఆశాజ్యోతి, మహోన్నతమైన వ్యక్తిత్వం, నిజాయతీ, నిబద్ధత, క్రమశిక్షణకు నిలువుటద్దం, భారతదేశ రాజకీయాలలో మచ్చలేని మహా నాయకుడిగా పేరు పొందిన నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, అసమానతను, వివక్షను చిన్ననాడే ఎదిరించినవారు సుందరయ్య అని కొనియాడారు. భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో అగ్రగన్యుడు, వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సారథ్యం వహించి లక్షల ఎకరాల భూమిని పెదాలకు పంపిణీ చేసిన వీరుడుగా అభివర్ణించారు. అతివాద, మితవాద ధోరణిని ఎదిరించి సిపిఎం అఖిల భారత వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా కార్మికవర్గ చైతన్యంతో ఉన్న పార్టీని నిర్మించారని తెలిపారు. సైకిల్ పై పార్లమెంటుకు వెళ్ళిన నేత, కమ్యూనిస్టు గాంధీగా పేరుగాంచినవారని అన్నారు. యావదాస్తిని ప్రజా ఉద్యమాలకు, పార్టీకి ఇచ్చేసిన పీడిత ప్రజల ప్రియతమనేత సుందరయ్య కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమణరావు, నాగరాజు, రమణ, సిఐటియు నాయకులు నారాయణ, ఖదిర్, ప్రముఖ న్యాయవాది సోమశేఖర్ పాల్గొన్నారు.

అరుదైన నేత పుచ్చలపల్లి సుందరయ్య : సిఐటియు

రాజంపేట అర్బన్ : రాజకీయ నాయకులలో పుచ్చలపల్లి సుందరయ్య అరుదైన నేత అని సిఐటియు జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం ఐసిడిఎస్, సిఐటియు నేతలు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు గాంధీగా సుందరయ్య తెలుగు నాట ప్రముఖుడని అన్నారు. కుల వ్యవస్థను నిరసించిన ఆయన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి అని, తన పేరులోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నారని తెలిపారు. సంవత్సరాలు కామ్రేడ్ పిఎస్ అని పిలిచేవారని, ఆయన నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపారని వివరించారు. స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని, ఆయన సతీమణి సైతం సిపిఐ-ఎం లోని ముఖ్య నాయకురాలని తెలిపారు. తెలంగాణ ప్రజల పోరాటం-దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశారని అన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా సుదీర్ఘకాలం పనిచేశారని, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లేవారని తెలిపారు. నాటి, నేటి రాజకీయ నేతలకు ఆదర్శమూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు ఈశ్వరమ్మ, అమరావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, మున్సిపల్ వర్కర్స్,హెల్పర్స్ యూని యన్ నాయకులు లక్ష్మీదేవి, ప్రసాద్, రమణ, సురేష్, సాయి పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

రాయచోటి టౌన్ : పుచ్చల పల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో సిపిఎం, సిఐటియు నాయకులు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వి.రమణ, డి భాగ్యలక్ష్మి సిపియం నాయకులు మాధవయ్యలు మాట్లాడుతూ నిజాయతీకి మారుపేరుగా ఉదహరించే మహానాయకులలో సుందరయ్య ఒకరని అన్నారు. 1913లో నెల్లూరు జిల్లా అలగానిపాడులో జన్మించారని స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకెళ్లారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు వేలాది ఎకరాల భూపంపిణీ చేశారని చెప్పారు. ప్రజాసేవకు నిబద్ధుడై పిల్లల్ని సైతం కనలేదని చట్టసభలకు కూడా సైకిల్‌పై వెళ్లిన నిరాడంబరుడిగా, నిస్వార్థంగా ప్రజాసేవ చేసి చరిత్ర పుటల్లో నిలిచారని కొనియాడారు. కార్యక్ర మంలో సిఐటియు నాయకులు ఆదిలక్ష్మి, సులోచన, అంజి, హర్ష, చెన్నయ్య, అంజి, బాలాజీ పాల్గొన్నారు. **పీలేరు:** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో హమాలీలు, కూలీలు సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక రాజకీయాల్లో విలువలు పాటించే సుందరయ్య వంటి నాయకులు అరుదుగా ఉంటారని తెలిపారు. ఆయన సహచరులు తనని 'కామ్రేడ్ పిఎస్'అని పిలిచేవారని, ఆయన నిరాడంబర మైన ఆదర్శమయ జీవితం గడిపారన్నారు. స్వాతంత్ర్య సమరంలో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. సుందరయ్య సతీమణి కూడా సిపిఐ-ఎంలో ముఖ్య నాయకురాలుగా వ్యవహరిస్తూ, తెలంగాణ ప్రజల పోరాట పాఠాలను విశాలాంధ్ర, ప్రజారాజ్యం పుస్తకాల్లో నివేదికలు రాశారని అన్నారు. కార్యక్రమంలో పురుషోత్తమ, నాగరాజ, బాష, వైఎస్ మస్తాన్, రవణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.**గాలివీడు :** స్థానిక బస్టాండ్ ఆవరణంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఓబులమ్మ, లక్ష్మీదేవి, భోగేశ్వరయ్య, సరస్వతి, నీలమ్మ పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్,సిఐటియు, మండల సహాయ కార్యదర్శి, ముత్యాల శ్రీనివాసులు, నగిరిపాటి ఆనంద్, మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్ త్రివేణి నాయకులు, శివ, సిఐటియు, ఓబులవారిపల్లె, మండల కార్యదర్శి, నాగిపోగు పెంచలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఓబులవారిపల్లి మండల కన్వీనర్, హరి ప్రసాద్ సిఐటియు పెనగలూరు మండల కార్యదర్శి మధ్యలో ప్రసాద్, సహాయ కార్యదర్శి, సి నందకుమార్, కోడూరు, వ్యవసాయ కార్మిక సంఘం, మండల నాయకులు, బొజ్జ శివయ్య, కోడూరు సిఐటియు మండల నాయకులు చలపతి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రాజంపేట : నివాళి అర్పిస్తున్న సిఐటియు నాయకులు

పీలేరు: నివాళి అర్పిస్తున్న సిఐటియు నాయకులు

నష్టాల ఊబిలో 'ఉద్యాన' రైతులు

- ధరల పతనంతో ఆందోళన
- వేధిస్తున్న వైరస్
- బెదరగొడుతున్న బొప్పాయి
- ఛీకొడుతున్న చీనీ
- అమాంతంగా పడిపోయిన చీనీ ధరలు
- బొప్పాయి ధరలూ పతనం
- అమలు కాని ధరల స్థిరీకరణ
- ఆదుకోని ప్రభుత్వం

ఈ ఏడాది ఉద్యాన పంటలు రైతులను నట్టేట ముంచుతున్నాయి. ధరల పతనంతో ఆందోళన చెందుతున్నారు. తెగుళ్ల కారణంగా దిగుబడి అంతంతమాత్రమే ఉన్నా బొప్పాయి, చీనీ కాయలకు ధరలు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొనేళ్లుగా వాణిజ్య పంటలు సాగు చేసి తీవ్ర నష్టాలు చూసిన రైతులు ఈ సారి బోరు బావుల ద్వారా ఉద్యానవన పంటలపై ఆసక్తి చూపారు. ఉద్యాన పంట ఉత్పత్తులు చేతికి వచ్చిన సమయంలో ధరలు లేకపోవడంతో నష్టాలు వస్తున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం, తొండూరు, లింగాల, పులివెందుల, వేముల మండలాలలో దాదాపు 27 వేల హెక్టార్లలో చీని సాగులో ఉంది.జిల్లాలోనే పులివెందుల నియోజవర్గంలోని చీని కాయలకు రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడి ప్రాంత చీనీ కాయలు అధిక రోజులు నిల్వ ఉండడంతో పాటు, కాయలు నాణ్యత సైతం బాగా ఉండడంతో మంచి డిమాండ్ ఉంది. ఇక్కడి నుంచి కాయలను ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి. ఈ ఏడాది ధరలు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు చీని చెట్లకు తెగులు అధికం కావడంతో వాటిని నివారణ కోసం వేల రూపాలయు వెచ్చించి క్రిమిసంహారక పిచికారి మందులు కొడుతున్నా ఏం మాత్రం ప్రయోజనం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయంలో టన్ను చిన్ని కాయలు రూ. 50 వేల నుంచి రూ. 60 వేలు ఉండేది. వ్యాపారులు తోటల వద్దనే కొనుగోలు చేశారు. అ ఏడాది టన్ను రూ. 36 వేలు దాటకపోవడంతో తీవ్ర నష్టం వస్తుందని రైతులు చెబుతున్నారు. ధరల స్థిరీకరణ ఏర్పాటు చేశామంటున్న పాలకులు, ప్రభుత్వం ఆ మేరకు ఎక్కడ చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సింహాద్రిపురంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న చీనీ కాయలు

బొప్పాయి ధరలు పతనం ...

నియోజకవర్గం వ్యాప్తంగా బొప్పాయి సాగు ఇటీవల కాలంలో ఘననీయంగా పెరిగింది. రెండేళ్ల నుంచి ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు వాటి సాగుకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో టన్ను బొప్పాయి కాయలు రూ. 14 వేల నుంచి రూ. 16 వేలకు నడిచింది. అయితే ఇటీవల వ్యాపారులు ధరలను అమాంతంగా తగ్గించడంతో తీవ్రంగా నష్టపోతున్నామని సాగు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల ప్రాంతం నుంచి పంట ఉత్పత్తులను వ్యాపారులు స్థానికంగా కొనుగోలు చేసి తమిళనాడు ,మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ,పంజాబ్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. అయితే పై మార్కెట్లో ధరలు తగ్గినట్లు దళారులు చెబుతూ కేవలం తోటల వద్ద తను టన్ను రూ. 6 వేలకు కొనుగోలు చేయడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. టన్ను రూ. 15 వేలు ఉంటేనే కొంతమేర లాభసాటిగా ఉంటుందని, లేకపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని బొప్పాయి రైతులు చెబుతున్నారు. ఏడాది అరటి ధరలు సైతం పెరగకపోవడం వల్ల అరటి రైతులు సైతం నష్టాలు చెవి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

గురజాలలో కోతకు సిద్ధంగా ఉన్న బొప్పాయి

ప్రభుత్వం నుంచి కరువైన ప్రోత్సాహం..

రెండేళ్ల నుంచి ఉద్యానవన పంటలు సాగుచేసిన రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం నిలిపివేయడం పట్ల ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అరటి సాగు చేసే రైతులకు రెండు సంవత్సరాల సాగుకు కలిపి హెక్టారుకు రూ.4 వేలు ప్రోత్సాహం లభించేది. అదేవిధంగా బొప్పాయి సాగు చేసే రైతులకు హెక్టారుకు రూ. 2 వేల ప్రోత్సాహం ప్రభుత్వ అందజేసేది. గడిచిన రెండేళ్ల నుంచి ప్రభుత్వం ఈ పథకాలను రద్దు చేసింది. ఈ ప్రోత్సాహం రాకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాగు పెట్టుబడి పెరిగింది

రెండేళ్ల నుంచి చీనీ చెట్లకుకు తెగులు కారణంగా పెట్టుబడి భారీగా పెరిగింది. అయితే ఆశించిన మేరకు దిగుబడులు లేకపోవడంతో పాటు ధరలు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. తెగులపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏమాత్రం ప్రయోజనం లేదు.

- గోపాల్ రెడ్డి, చీనీ రైతు, సింహాద్రిపురం

బొప్పాయి ధరలు అమాంతంగా తగ్గాయి

బొప్పాయి కి ధరలు బాగా ఉండటంతో సాగు చేపటాం. అయితే పంట చేతికొచ్చిన సమయంలో ధరల అమాంతంగా తగ్గిపోయాయి. కిలో కేవలం ఆరున్నర రూపాయితో మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా పెట్టుబడి రాకపోగా నష్ట వస్తోంది.

-చంద్రమోహన్ రెడ్డి, బొప్పాయి రైతు, గురుజాల.

ఉన్నతాధికారులకు తెలియజేస్తాం..

ప్రస్తుతం మార్కెట్ ధరలు కొంతమేర తగ్గిన విషయం వాస్తవమే. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. గతంలో ప్రభుత్వం అరటి, బొప్పాయి సాగు చేసే రైతులకు ప్రోత్సావ పథకాలను అందజేసేవారం. ఇటీవల కాలంలో ప్రభుత్వ ఈ పథకాలను రద్దు చేసింది.

-వీరారెడ్డి, ఉద్యానవన శాఖ విస్తరణ అధికారి, సింహాద్రిపురం.

కౌంటింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి

సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన ఎస్పీ కృష్ణారావుతో కలిసి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్ల గురించి అధికారులకు సూచన సలహాలు, ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని, ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో బందోబస్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ సరళి సజావుగా జరిగేందుకు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, ఎన్నికల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

22 నుంచి కాలభైరవ స్వామి తిరుణాల ఉత్సవాలు

ప్రజాశక్తి- రాయచోటి

మండల పరిధిలోని యండపల్లి గ్రామం ముసల్ రెడ్డిగారి పల్లెకు సమీపంలో భైరవగుట్టపై వెలసిన కాలభైరవ స్వామి తిరుణాల ఉత్సవాలు ఈ నెల 22 నుంచి 24 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పోలు సుబ్బారెడ్డి, బుడ్డా ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 22న ఉదయం గణపతి పూజ, గోపూజ, శ్రీ కాలభైరవ స్వామి అభిషేకాలు, కలశారాధనలుంటాయని తెలియజేశారు. అదే రోజు ఉదయం 8 గంటలకు కాలభైరవ స్వామి రుద్రహోమం,సాయంత్రం స్వామివారికి అభిషేకాలు, మహా మంగళహారతి ఉంటాయన్నారు 23న ఉదయం 6 గంటలకు గణపతి పూజ, స్వామి వారి అలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియో గాలుంటాయన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మాస గాని కిరణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. అదేరోజు రాత్రి 9 గంటలకు విద్యుత్ దీపాలంకరణలతో, బాణాసంచాలతో,బ్యాండ్ మేళాలతో అంగరంగ వైభవంగా చాందిని బండ్లు తిరుగుతాయన్నారు. మాజీ ఎంపిపిపోలు సుబ్బారెడ్డి దాతృత్వంతో నెల్లూరుకు చెందిన మాధవ ఈవెంట్స్ వారిచే డిజె సౌండ్ ఆర్కెస్ట్రా కార్యక్రమం ఉంటుందన్నారు. 24న శ్రీ కాలభైరవ స్వామి మైల తిరుణాల ఉంటుందన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామాలలో కాలభైరవ స్వామి ఊరేగింపు అనంతరం గాలివీడు సమీపంలోని గండి మడుగులో స్వామివారికి అభిషేకాలు ఉంటాయన్నారు. రాయచోటి మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన యాత్రికులు కాలభైరవ స్వామి తిరుణాల ఉత్సవాలలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

హెచ్ఐవి బాధితులతో ప్రేమగా మెలగాలి

రాయచోటిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - రాయచోటి

హెచ్ఐవి బాధితుల పట్ల ప్రేమగా మెలగాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారిని గుర్తుకు చేసుకుంటూ వారి పట్ల ప్రేమ, సంఘీభావం తెలియచేయడానికి ప్రతి సంవత్సరం మే 3వ ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారికి మేమున్నాం అని భరోసా ఇవ్వడం కోసం దీపపు వెలుగుల్లో ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన రాష్ట్రంలో హెచ్ఐవితో 20 ఏళ్లల్లో సుమారుగా 1లక్ష 40వేల మరణించారని పేర్కొన్నారు. ప్రస్తుతం సుమారు 2 లక్షల 22300 మంది మందులు వాడుతూ సంపూర్ణ ఆరోగ్యం గా జీవిస్తున్నారని చెప్పారు. వీరికి అన్ని రకాలునా వైద్య చికిత్స, ఉచిత ఔషధాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిఎస్ఎస్ సంస్థ సభ్యులు చెన్నారెడ్డి, స్వాతి, అల్లవలి, దుర్గ , సిఎస్ సి.సులోచన, యుపిహెచ్‌సి వైద్యాధికారులు, క్షయ వ్యాధి నివారణ విభాగపు సూపర్‌వైజర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **వాల్మీకిపురం :** హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులతో ప్రేమగా మెలగాలని డాక్టర్ శివాని అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ లోకేష్ ఆధ్వ ర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణ పురవీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్‌తో బాధపడుతున్న వారిని చులకనగా చూడరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఆర్ఎస్ ప్రతినిధులు లతాంజలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు :** హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న వారి పట్ల ప్రేమ, సంఘీభావం తెలియజేయాల్సిన సామాజిక బాధ్యత మన అందరిపై ఉందని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పీలేరులో కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సమాజంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వల్ల కలిగే శారీరక, సామాజిక, ఆర్థిక నష్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సామాజిక బాధ్యతతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు, హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత సమాజంగా మరేందుకు బాగా ఉపకరిస్తుందని తెలిపారు. ఎయిడ్స్‌తో చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ, ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి సంఘీభావం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులు పడే బాధల నివృత్తి చేయాలని ఆశిస్తూ పీలేరు పురవీదుల్లో ఎయిడ్స్ క్యాండీల్ లైట్ సైలెంట్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఈ కొండయ్య, సిహెచ్ఓ జయలక్ష్మి, ఐసిటిసి కౌన్సెలెర్ రవి, కోర్ ప్రాజెక్ట్ సమన్వయకర్త సుమలత, సిబ్బంది హసీనా, రాహమ్మ, తులసి సల్మాన్, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** పట్టణంలో ఆదివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటరామయ్య, కౌన్సిలర్ చంద్రమోహన్, ఎల్.టి. బాలాజీ, సిబ్బంది, ఖుషి సంస్థ ప్రతినిధులు, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, సావిత్రి, రేఖ, జాబీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

వాల్మీకిపురం : క్యాండిల్ ర్యాలీలో వైద్యులు, వైద్య సిబ్బంది

ఆశ్రమానికి వైద్యపరికాలు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అనాథ ఆశ్రమానికి వైద్యపరికరాలు వితరణ

ప్రజాశక్తి-బి. కొత్తకోట

బెంగుళూరు నగరంలోని శబరి ఆశ్రయ దామా ఆశ్రమానికి అవసరమైన డిజిటల్ వెహింగ్ మిసెన్, డిజిటల్ బిపి ఆపరేటర్, థర్మా మీటర్, మందులను యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వారు అందజేశారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్ మాట్లా డుతూ ఆశ్రమంలోని వృద్ధుల వైద్య పరీక్షల నిమిత్తం వైద్య పరికరాలను అందించడం ఆనందంగా ఉందని అన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాసులు, సభ్యులు అనిల్, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మృతి చెందిన రామక్రిష్ణ

విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు. .పెద్దతిప్పస ముద్రం మండలం, కాయలవాండ్ల పల్లెకు చెందిన రామకృష్ణ(45) మండలంలో ఓబిరెడ్డిగారిపల్లి వద్ద డిష్ వైర్లు అను సంధానం చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైయ్యారని తెలిపారు. గమనించిన స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని అఅన్నరు. తమకు పెద్ద దిక్కు ఉన్న కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. అధికారులు రామకృష్ణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రామకృష్ణ మృతితో కాయల వాండ్లపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఘనంగా గంగమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి-పీలేరు

మండల పరిధిలోని తలుపుల పంచాయితీలోని శ్రీశ్రీశ్రీ ఉలవల గంగమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. పీలేరు-ఊస్తికాయలపెంట మార్గంలోని తలుపుల సమీపంలో కొలు వుదీరిన గంగమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలతో జాతర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అమ్మవారికి వరపడిన భక్తులు బోనాలతో ఆలయానికి చేరు కుని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం నుంచి మంగళవారం వరకు భక్తుల దర్శనార్థం ఆలయ పూజారి గణేష్‌రాజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జె.వెంకట్రమణనాయుడు తెలిపారు. మదనపల్లికి చెందిన శ్రీలక్ష్మీ నాట్యకళామండలి ఆధ్వ ర్యంలో బాలనాగమ్మ నాటక ప్రదర్శన ఉందని తెలిపారు. సోమవారం రాత్రి భక్తులు చాందినీ బండ్లతో ప్రదర్శనలు నిర్వహించనున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వై.సాగర్‌రెడ్డి, జె.హరినాథ నాయుడు, జె.మల్లికార్జుననాయుడు, పూజారి గణేష్‌రాజు, పాల్గొ న్నారు.

రేపు అంకాలమ్మ జాతర

కలికిరి : మండలంలోని మున్నేలపల్లి పంచాయతీ మూరేవండ్లపల్లిలో మంగళవారం నుంచి రెండు రోజులపాటు జరగనున్న అంకాలమ్మ జాతర మహోత్సవంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ రఘు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం పోతురాజు ఊరేగింపుతో జాతర ప్రారంభమై బుధవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుందని తెలిపారు. గురువారం ఉదయం ఐదు గంటలకు అమ్మవారికి గరికలు సమర్పించి నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరుగుతుందని తెలిపారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-రామాపురం

మండల కేంద్రమైన రామాపురంలోని గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని గ్రంథాలయాధికారి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఇవ్వడంతో వారి సమయం వృధా కాకుండా ఉండేందుకు స్థానిక గ్రంథాలయాల్లో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. గ్రంథాలయాల్లో మ్యాగజైన్లు, విద్యార్థులకు అవస రమైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా వారి సమయం పుస్తకాల వైపు మళ్ళించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో ఆట పోటీలకు సంబంధించిన క్యారమ్‌బోర్డు, చెస్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూన్ 7వ తేదీ వరకు జరిగే వేసవి శిక్షణ తరగతులకు మంచి స్పందన వస్తున్నదని ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాల యాలకు వచ్చి తమ విలువైన సమయాన్ని పుస్తకాలకు కేటాయిస్తున్నారని అన్నారు.

నీలం సంజీవరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

నీతి, నిజాయితీకి నిలువుటద్దం నీలం సంజీవరెడి అపి పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలోని కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ నీలం సంజీవరెడ్డి 111వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర సమరయోధుడు, రైతుబిడ్డ, భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని నాలుగేళ్ల జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. రెండు సార్లు ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా, రాష్ట్రపతిగా ఉన్నత పదవులు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. ఎఐసిసిగా, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసినట్లు చెప్పారు. నీలం సంజీవరెడ్డి పదవులకే వన్నె తెచ్చినట్లు ఆయన వివరించారు. బస్సు రూట్ల జాతీయకరణ విషయంలో సుప్రీంకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి నైతిక విలువలు నెలకొల్పిన మహానేత సంజీవరెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, సుబ్రమణ్యం, రామకృష్ణ, వినయ్, పాల్గొన్నారు.

మల్లయ్య కొండపై ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే మల్లయ్య కొండను ఆలయ పూజారి ఈశ్వరప్ప, మల్లికార్జునలు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలుతో పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో అభివృద్ధి బాటలో ముందడుగు వేసేందుకు స్వామి ఆశీస్సులు ఉండాలని ముక్కుకున్నట్లు విలేకరులకు తెలిపారు. అనంతరం కోసువారి పల్లి పంచాయతీ సబ్ స్టేషన్ వద్ద వెలసిన శ్రీ ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో ముక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించారు.పలు గ్రామాల ప్రజలు మహిళలు నియమనిష్టలతో అమ్మవారికి దీలు, బోనాలు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలతో మొక్కలు తీర్చుకున్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన చాందిని బండ్ల మెరవని భక్తులను అల్లరింపజేసింది. పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

మల్లికార్జునస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

విద్యతోపాటు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం

భవిష్యత్తులో మరింత విస్తృత సేవా కార్యక్రమాలు : శ్రీధర్‌రెడ్డి

బహుమతులు అందజేస్తున్న వైవిఆర్ ట్రస్ట్ చైర్మన్, ఎంఇఒ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైసిపి స్టేట్ ఐటి వింగ్ జనరల్ సెక్రెటరీ ఎర్రనాగు శ్రీధర్‌రెడ్డి (నంద్యాలంపల్లె గ్రామవాసి) పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన సింహాద్రిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరింత సదుపాయాలు కల్పిస్తామన్నారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులకు సైతం ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు. ప్రస్తుతానికి మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలల 24 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ఇతర మండలాలకు, నియోజకవర్గాలకు విస్తరించి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. మండల విద్యాధికారి-2 శారద మాట్లాడుతూ సింహాద్రిపురం మండలం ఈ ఏడాది పది ఫలితాల్లో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు అర్థం అయ్యేవిధంగా విద్యా బోధన చేస్తున్నారన్నారు. వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక బమతులు అందించడం ఎంతో శుభపరిణామమని చైర్మన్‌ను ఎంఇఒ కొనియాడారు. అనంతరం నగదు బహుమతులు, షీల్డ్‌ను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎర్రనాగు గురివిరెడ్డి, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ అధికారి ఆనందరెడ్డి, నిడివెలగల కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గురుదేవి, సింహాద్రిపురం, అంకాలమ్మ గూడూరు, కోరగుంటపల్లె, హిమకుంట్ల, రావులకొలను, గురుజాల, బలపనూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఇతర పాఠశాలలో ఉపాధ్యాయులు, వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పంటపొలాల రోడ్డు బాగుపడేదెన్నడో..!

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని జడ్జిగారి కొట్టాలు వద్ద నుండి పంట పొలాలకు వెళ్లే రహదారి చాలా అధ్వానంగా ఉంది. సిద్ధారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ఈ రోడ్డు ద్వారా సుమారుగా 350 ఎకరాల వరకు సాగు భూములున్నాయి. ఈ రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో రైతులకు ఇబ్బందికరంగా మారింది. జొన్న, వేరుశనగ, వరి, మినుము వంటి పంటలు సాగు చేస్తున్నారు. ట్రాక్టర్, ఎడ్ల బండి ఈ మార్గాన వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సివస్తోంది. ఎరువులు తీసుకెళ్లాలన్నా, పంట దిగుబడి తరలించేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

అధ్వానంగా ఉన్న పొలాల దారి

దండకారణ్య మారణహోమాన్ని ఖండించండి

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

దండకారణ్యంలో జరుగుతున్న మారణహోమాన్ని ప్రజాస్వామిక వాదులు, పార్టీలు ఖండించాలని, ఆదివాసి సమాజాన్ని కాపాడాలని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి కోరారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో దండకారణ్యంలో జరుగుతున్న కగార్ ఆపరేషన్లు నిలిపి వేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలోని అడవుల్లో నిక్షిప్తమైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెట్టడానికి హిందూ ఫాసిస్టు పెట్టుబడిదారుల అనుకూల ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అందులో భాగంగానే అడవుల్లో ఉన్న ఆదివాసులను తరిమి వేయడానికి చేపట్టిన ఆపరేషన్ కగారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లలో దాదాపు 115 మంది గిరిజనులను చంపడం జరిగిందన్నారు. చివరకు పసిపిల్లలను, వృద్ధులను కూడా చంపి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా మీద ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాగతానికి ఏమాత్రం తీసిపోని విధంగా దండకారణ్యంలో భారత సైనిక బలగాలు దుర్మార్గంగా విరుచుకుపడుతున్నాయన్నారు. సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు, పికెఎస్ నాయకుడు శ్రీను, కాంగ్రెస్ ఇన్‌ఛార్జి నజీర్, సీపీఐ నాయకుడు సుబ్బరాయుడు, బిఎస్‌పి జయరాం, ఆర్‌విఎస్ సరిత, సిఎంఎస్ పద్మ, న్యాయవాది దాదా, జహంగీర్, మాల మహానాడు మురళి, కవి రచయిత మహమ్మద్ పాల్గొన్నారు.

పౌర సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పౌర సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, పౌర సమాజం సామాజికంగా ఆలోచించేలా జన విజ్ఞాన వేదిక (జెవివి) పలు రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ అన్నారు. జెవివి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జెవివి కార్యాలయంలో లాసెట్ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను కలిగి ఉండాలన్నారు. కరెంట్ ఎఫైర్స్ సబ్జెక్టును సివిల్ సర్వీస్ ఫ్యాకల్టీ రవిశంకర్, రీజనింగ్ సబ్జెక్టును పివిఆర్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రమణ, స్టడీ ఆఫ్ లా సబ్జెక్టును ఏఐఎల్‌యు న్యాయ విద్యార్థుల రాష్ట్ర కన్వీనర్ కిరణ్, హరిత బోధించారు. లాసెట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, మెరుగైన తయారీకి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో జెవివి పూర్వ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు, జెవివి ప్యాట్రన్స్ మురళీగుప్త, ప్రధాన కార్యదర్శి సునీత, ఆరోగ్య విభాగం కన్వీనర్ డాక్టర్ కె.విజయనాగేంద్ర, కో-ఆర్డినేటర్లు అక్షయ, హాసిని, తేజ, భరత్ పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఔత్సాహికులు

పూర్వ విద్యార్థుల కలయిక మరపురానిది

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక సరస్వతి విద్యా మందిరం 1999-2000 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆదివారం కలిశారు. ఈ కలయిక మరపురానిదని పేర్కొన్నారు. పాఠశాలలో ఒకే తరగతిలో చదివి, అనంతరం ఆ క్లాస్ విద్యార్థులు ఉన్నత చదువులతో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు, కొంతమంది పలు దేశాల్లో ఉన్నత కొలువులు అధిష్టించారు. తామంతా ఒకే పాఠశాలలో చదివి ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ దేశ విదేశాలలో కొంతమంది, వివిధ రాష్ట్రాల్లో మరికొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఎక్కడ పని చేసినా మనమంతా ఒక్కటేనని పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒకరికొకరు కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో పాఠశాలలో జరిగిన అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా వేదికపైకి వచ్చి తమ గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పాఠశాల అభివృద్ధి కోసం తమ శక్తి మేర ఆర్థికసాయం అందించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని, ఇందుకు పోలీసులతోపాటు అందరికీ ధన్యవాదాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారుమునిరెడ్డి తెలిపారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉందని, ఆరోజుతోపాటు రాబోవు రోజుల్లో కూడా తమ వైపు నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావివ్వబోమని ఆయన పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం బంగారుమునిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యర్థి వర్గీయులు ఎలాంటి కవ్వింపు చర్యలకు దిగినప్పటికీ తాము సంయమనం పాటిస్తామన్నారు. సమావేశంలో కౌన్సిలర్ పిట్టా బాలాజీ, నాయకుడు నూరి పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

శ్రీశ్రీశ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన గురుపూజ మహోత్సవాలు ఆదివారం మహా నైవేద్యంతో ముగిశాయి. ఆరు రోజులపాటు మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మఠాధిపతి పెద్ద భార్య కుమారులు వెంకటాద్రి స్వామి భద్రయ్య, వీరంభట్లయ్య, దత్తాత్రేయ, రెండవ భార్య కుమారులు, మహా నైవేద్యాన్ని స్వామి వారి వద్ద ఉంచి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు. స్వామివారి ప్రసాదాలు స్వీకరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రహ్మంగారిని దర్శించుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే

శ్రీజగద్గురు పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్ర రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. మఠం యాజమాన్యం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేయించారు. స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, పాల రామిరెడ్డి, జోగయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు గొల్లపల్లెలో గజపూజ

దువ్వూరు : మండల పరిధిలోని గొల్లపల్లె గ్రామంలో ఈనెల 20న సాయంత్రం మహిళలచే కోలాటం గజపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు, గురువులు రామచంద్రుడు, నాగార్జున తెలిపారు. జైశ్రీరామ్ కోలాట గురువులు నేర్పిన మహిళల కోలాటం గొల్లపల్లె గ్రామంలో 3 నెలల నుంచి మహిళలకు కోలాటం నేర్పించారు. ఈ సందర్భంగా కోలాటం గురువులు రామచంద్రయ్య, నాగార్జున మాట్లాడుతూ కోలాటం ప్రాముఖ్యతను వివరించారు. మండలంలోని కోలాటం అభిమానులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు హాజరు కావాలని గ్రామ కమిటీ సభ్యులు కోరారు.

ఆక్రమణలకు అడ్డాగా మైదుకూరు మున్సిపాలిటీ

- రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు రమణ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీగా ఏర్పడి 13ఏళ్లు అవుతున్నా కనీస వసతుల కల్పనలో ఎలాంటి అభివృద్ధి చెందలేదని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ అన్నారు. మైదుకూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీగా మారిన తర్వాత పాలకులు, అధికారుల సహకారంతో వంకలు, వాగులు, ప్రధాన రోడ్లు ఆక్రమణకు గురయ్యాయని ఆరోపించారు. ఏ రాజకీయ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందించలేదన్నారు. ప్రధానంగా పట్టణంలోని ప్రధాన రోడ్డు నాలుగు రోడ్ల కూడలి నుంచి కడప రోడ్డులోని పాత సాయిబాబా గుడి, స్వరాయిపల్లె రోడ్డు మోటు వరకు రోడుకు ఇరువైపులా డ్రయినేజీ కాలవ నుండి 10 నుంచి 20 అడుగుల వరకు ఎవరి అంగడి ముందు వారు ఆక్రమించారన్నారు. కాలినడక ప్రయాణికులకు ప్రమాదంగా ఉందన్నారు. సమస్యల పైన గత మూడు సంవత్సరాలుగా రైతు సేవాసమితి వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. తారు రోడ్డు నుండి డ్రయినేజీ రోడ్డు వరకు ఉన్న మట్టి తొలగింపునకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ పాలకులు, అధికారులను రమణ కోరారు.

క్రైం కార్నర్

సిసి కెమెరాలో రికార్డైన నిందితుడు

మూడు దుకాణాల్లో రూ.5 లక్షలు చోరీ

ప్రజాశక్తి-రామాపురం

మండల కేంద్రమైన రామాపురంలో మూడు రోడ్ల కూడలిలో శనివారం రాత్రి మూడు షాపులకు తాళాలు పగలగొట్టి దాదాపు 5 లక్షల రూపాయల వరకు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. రామాపురం పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని లక్కిరెడ్డిపల్లె క్రాస్ రోడ్‌లో ఉన్న మూడు షాపుల్లో తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. రవికి చెందిన కిరాణా దుకాణం, రమణ కు చెందిన మందుల షాపు, తువ్వాపల్లికి చెందిన భాషాకు సంబంధించిన స్వీట్ షాపులు చోరీకి గురయ్యాయి. ఈ మూడు షాపుల తాళాలు పగలగొట్టి దాదాపు ఐదు లక్షల రూపాయల వరకు చోరీ చేసినట్లు బాధితులు రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకరి షాపులో రూ.40 వేలు, మరొకరి షాపులో రూ.2.70లక్షలు, ఇంకొక షాపులో రూ.2లక్షలు వరకు చోరీ అయినట్లు తెలిపారు. స్వీట్ స్టాల్‌లో సిసి ఫుటేజ్‌లోని లభించిన ఆధారంగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా స్థానిక స్టేట్ బ్యాంకులో డబ్బులు తీసుకుని బయటికి వస్తున్న మహిళ వద్ద నుంచి రూ.50వేలు పట్టపగలు దొంగిలించారని అన్నారు. పోలీస్ స్టేషన్ ఎదురుగానే ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే మారుమూల ప్రాంతాల ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

భర్త,అత్తింటి వారి నుంచి ప్రాణహాని

- పోలీసులకు ఫిర్యాదు చేసిన వివాహిత

ప్రజాశక్తి-బి.కొత్తకోట

భర్త, అత్తింటి వారి నుండి ప్రాణహాని ఉందని పోలీసులకు ఓ వివాహిత ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని బిసి కాలనీలో నివాసముంటున్న సి.అరిఫుల్లా భార్య తాజున్(23) తన భర్త అరిఫుల్లా, మామ మహబూబ్ బాషాలు శారీరకంగా,మానసికంగా వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారని తెలిపారు. పుట్టినింటిలో ఉండగా భర్త అరిఫుల్లా అక్రమంగా ప్రవేశించి దుర్భాషలాడి చంపుతానని బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొందన్నారు. తాజున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని పోలీసులు వెల్లడించారు.

చీటింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

ఎగువగొట్టి వీడు పంచాయతీ ఎర్రయ్యగారిపల్లిలో బీహార్‌కు చెందిన సంకట్ కుమార్, సుభాష్ కుమార్‌లపై చీటింగ్ కేసునమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని నీల నాగమునెమ్మ అనే మహిళ బంగారాన్ని మెరుగు పట్టించి ఇస్తామని చెప్పి 33 గ్రాముల బంగారు తీసుకొని 20 గ్రాములకు తగ్గించి మోసం చేశారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

కారు, బైక్ ఢీ : మహిళ మృతి

- కుమారుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రామాపురం

మహబూబ్ జాన్(ఫైల్‌ఫొటో)

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం ఆదర్శ పాఠశాల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు-బైక్ ను ఢీకొని షేక్ మహబూబ్ జాన్(47) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కుమారుడు షేక్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్ఐ వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథల మేరకు.. రామాపురం మండలం గువ్వల చెరువుకు చెందిన షేక్ మహబూబ్ జాన్, ఆమె కుమారుడు షేక్ మహమ్మద్ అలీ ఆమె కుమార్తె వివాహం కోసం పత్రికలు పంచడానికి రాయచోటికి స్కూటర్‌లో గువ్వల చెరువు నుంచి రాయచోటి వైపు వెళ్తుండగా మార్గమధ్యలోకి ఆదర్శ పాఠశాల సమీపానికి వెళ్ళగానే రామాపురం మండల కేంద్రానికి చెందిన సెల్ పాయింట్ భాస్కర్ తను ముందు బాగాన కారులో రాయచోటికి వెళుతూ వెనుకవైపునే ఉన్న స్కూటర్ ను ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఆమె కుమా రుడు షేక్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. కారు స్కూటర్ ఢీకొని కారు అక్కడ నుంచి వెళ్ళిపోయిందని వెంటనే రామపురం పోలీ సులు వెంబడించి కారును స్వాధీన పరుచుకొని డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్షకై రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని తమ బంధువులకు అప్పగించి నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి..

రైల్వేకోడూరు: మండలంలోని కుక్కల దొడ్డి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని ముని గణేష్‌రెడ్డి (24)అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గణేష్ తిరుపతి జిల్లా చంద్రగిరి కి చెందిన రైల్వేకోడూరులో గంగమ్మ జాతరకు బంధువుల ఇంటికి వచ్చి తిరిగి ఆదివారం తెల్లవారుజామున మోటార్ బైక్ పై వెళుతున్న సమయంలో కుక్కల దొడ్డి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు.కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గాయపడిన మండెం చలపతి

కలకడ : కారు ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన కలకడలోని చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తిని కారు ఢీకొనడంతో ప్రమాదం వాటిలినట్లు స్థానికులు తెలిపారు. మండలంలోని కోన పంచాయతీ గంగిరెడ్డిగారిపల్లికి చెందిన మండెం చలపతి తన సొంత పనులపై కలకడకు వచ్చినట్లు బంధువులు తెలిపారు. పనులు ముగించుకున్న అనంతరం పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న హోటల్లో భోజనం చేసి తన ద్విచక్ర వాహనంపై కూర్చున్న చలపతిని, రాయచోటి వైపు నుంచి వస్తున్న కారు అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో చలపతి కుడికాలు పై కారు రెండు చక్రాలు వెళ్లడంతో కాలు నుజ్జు నుజ్జు అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం పీలేరు తరలించి, అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

టిప్పర్ ఢీకొని ముగ్గురు..

మదనపల్లి : మదనపల్లె 150 మైలు వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె తాలూకా పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పుంగనూరు రోడ్డు, 150 మైలు వద్ద టిప్పర్ బైకును ఢీకొని ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు ఓ ఆటోలు వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.పెళ్లి కార్డులు తీసుకొని పత్రికలు పంచడానికి వెళ్లి తిరిగి వస్తుండగా టిప్పర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు క్షతగాత్రుల్లో బురకా యాల కోటకు చెందిన సాహెబ్ పీర్(బైరెడ్డిపల్లె లైన్ మ్యాన్)(40), కలికిరికి చెందిన హఫీ జుల్లా అలియాస్ బుజ్జి(40) మదనపల్లె ఎస్టేట్‌కు చెందిన మెకానిక్ రాజశేఖర్(58)గా పోలీసులు గుర్తించారు.